بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 24.04.2015 (Telugu)

**మనలను మనము పూర్తిగా అల్లాహ్‌కు అప్పగించుట అత్యవసరము. అతని ఆస్థానములో తమును తాము పడవేసినచో సర్వము లభించును. మనకు అవసరమున్న ప్రగతి మనకు లభించును. దేవుడిని పొందుటకు మనము ప్రయత్నించవలెను. దేవుడు పంపిన ధర్మ వాస్తవికతను అర్థము చేసుకోవలెను.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 24.04.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ధర్మమునకు వ్యతిరేకమైన వారిచే ఒక ప్రశ్న ఈ రోజులలో అధికముగా వ్యాపింపజేయబడుచున్నది. సద్గుణములున్నచో లేదా ప్రాపంచిక విద్య సద్గుణముల వైపు తీసుకెళ్లినచో ధర్మ అవసరమేమున్నది ? మీకు సద్గుణములు నేర్పునని ధర్మము లేదా ధర్మమును విశ్వసించని వారు కూడ దావా చేయుదురు. ధర్మమును నమ్మనిదే మాలో మంచి గుణములున్నవి, ధర్మమును విశ్వసించే వారికంటే ప్రాపంచికులలోనే సద్గుణములు అధికముగా యున్నవని కూడ అందురు. ప్రత్యేకంగా ఇస్లాంను ఈ కోణములో అపనిందకు గురిచేయుదురు. ఇతర ధర్మముల అధిక సంఖ్య ధర్మము నుండి దాదాపు దూరమైనది. ఇస్లాం మాత్రమే, అనగా ఇస్లాంను విశ్వసించే వారిలోని అధికులు తాము ధర్మమును విశ్వసించుటను వ్యక్తపరచుదురు. ఆచరణ రహిత ముస్లిములు కూడ తాము ముస్లిములమని బహిరంగంగా వ్యక్తపరతురు. అందుకే అసలు దాడి ఇస్లాంపైనే జరుగుతుంది. ధర్మము నుండి దూరము చేయుటకు వివిధ పద్ధతులు, విభిన్న విషయములు ప్రవేశపెట్టి మన బాలలు, నవయువకుల ఆలోచనలను కలుషితము చేయుటకు కృషి జరుగుతుంది. ప్రత్యేకంగా పాశ్చాత్య దేశములలో గల విద్యా పద్ధతిలో అన్వేషణ, పరిశోధన వైపు అధిక శ్రద్ధ మరల్చబడును. ఇది ఎంతో మంచి విషయము, ఇటు వైపు శ్రద్ధ వుండవలెను. కాని ఇందుకు సరియైన పద్ధతులు కూడ యుండవలెను. నవయువకులు లేదా యవ్వనములో అడుగిడుచున్న బాల బాలికలు తమ కుటుంబములో లేదా తల్లిదండ్రుల వద్దకు వివిధ ప్రశ్నలు పరిష్కారము కొరకు తీసుకొని వత్తురు. వారి ప్రశ్నలకు సమాధానములిచ్చే బదులు వారిని అణగదొక్కుటకు ప్రయత్నింతురు. తద్వారా యవ్వనములో అడుగిడుచున్న బాలలు ధర్మము ఏదైనను, ఇస్లాం అయినను సత్య ప్రకటన, అన్ని సమస్యలకు పరిష్కారము గలదని ప్రకటన చేయును కాని నేటి కాలము ప్రకారము పరిష్కారము లేదు, సమాధానము లేదు. లేదా పెద్దల ఆచరణ, పిల్లలకు ఇవ్వబడుచున్న బోధనలో తేడా యుండును. పిల్లలు కొంత కాలము వరకు బోధన విని మౌనముగా యుందురు. కాని స్వాతంత్ర్యము లభించగానే ధర్మము నుండి దూరమగుదురు. తద్వారా ధర్మము నుండి దూరము తీసుకెళ్లే వారి చెరలో పడుదురు. అందుకే ఇస్లాం అందమైన బోధన, సజీవ ధర్మము అయినను ధర్మము, దేవున్ని తిరస్కరించేవారు ముస్లిములలో కూడ యున్నారు.

నేటి పరిస్థితులలో తమను తాము ధర్మమును పాటించేవారిగా, తమ సంతానమును చక్కదిద్దుటకు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. ఈ కాలములో ఈ సమస్యల చిక్కుల నుండి రక్షించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి అల్లాహ్ మనపై ఉపకారము చేసెను. వీటిని అర్థము చేసుకునే ప్రతిభను వారు అలైహిస్సలాం మనలో కల్పించిరి. ఈ సమస్యలను అర్థము చేసుకొని పరిష్కరించుటను మనకు సులభము చేసిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక సారి ఈ అంశముపై ఖుత్బా ఇచ్చిరి. ప్రవర్తనల దిద్దుబాటు, బాహ్య ప్రగతి, ధర్మము మధ్య సంబంధమేమిటి ? వాటిని ఇస్లాం ఏ కోణములో చూడును ? దీని వాస్తవికతను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా తమ ఆచరణముల ద్వారా మనకు వివరించిరి ? ఇస్లాం సహజమైన ధర్మమను విషయమును దృష్టిలో వుంచుకొని ధర్మము, సద్గుణములు, మానవుని శరీరముతో ముడిపడియున్న అవసరాలు పరస్పరము పెనవేసుకొని యున్నాయి కనుక వీటిని వేరు వేరు చేయుట కష్టము. ధర్మము నాకు ప్రపంచము అవసరము లేకుండా చేసెను. కనుక ఇవి నా అవసరములు కావు. నాకిప్పుడు ఏ అవసరము లేదని ఆలోచించినచో ప్రపంచ ప్రగతి చక్రం నిలిచిపోవును. అనగా ఇవన్నియు పరస్పరము సంబంధము కలిగియున్నవి. ధర్మము కూడ, సద్గుణములు కూడ, ప్రాపంచిక ప్రగతి కూడ, అయినను వీటిలో తేడా కూడ యున్నది. ధర్మమును నమ్మనివారు మంచి సద్గుణములు, ప్రాపంచిక ప్రగతి మానవుని అవసరమని తప్పించుకొందురు. దేవుని వద్దకు చేరుటకు మార్గమైన ధర్మము కూడ అవసరమని ఒక నిజమైన ముస్లిం అనును.

ఈ విషయములను మనము ఏ విధముగా చూడవలెను, వీటి మధ్య సంబంధమును ఎలా జోడించాలో మన ఆలోచనలో తేడా గలదు. ఇతర ధర్మములు నిర్జీవమగుచున్నవి. వాటిని పరస్పరము జోడించేది ఇస్లాం మాత్రమే. కాని ముస్లిములు ధర్మ వాస్తవికతను సరియైన విధముగా అర్థము చేసుకోనందున తప్పుడు దారిలో సద్గుణములకు చెందిన విషయములు, ప్రాపంచికమునకు చెందిన విషయములను ధర్మముతో జోడించి ధర్మమును అందముగా చేసి, ధర్మము వైపు ఆకర్షించే బదులు ధర్మము నుండి దూరము చేయుటకు కారకులగుచున్నారు. అందుకే వివిధ ఉగ్రవాద వర్గములు తమ ఇస్లాంను ఇతరులపై రుద్దుటకు తమ ప్రవర్తనల, బూటకపు చట్టములు రచించి రక్తపాతమునకు పాల్పడుచున్నారు. సీరియా, ఇరాక్, అఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్‌లో మతము పేరున స్వంత చట్టముల ద్వారా హత్యలు చేయుచున్నారు. యమన్‌లో జరుగుచున్నదానికి కారణం తమకు నచ్చిన నిర్ణయములకు మతము రంగు రుద్ది అమాయకులపై వైమానిక దాడులు చేయుటయే. ఈ విధముగా నిజమైన ఇస్లాంలో, వీరు ఆచరించుచున్న ఇస్లాంలో ఎలాంటి సంబంధము లేకుండా పోయినది. అందుకే ఈ ఉలమాల, ఫత్వా జారి చేయువారిని అనుసరించి అధిక ముస్లిములు కూడ ఇస్లాం నుండి దూరమైనారు. ధర్మము పేరున వారికి కొంత మేరకు లాభము జరిగినదనగా ధర్మము పేరున భయమున్నందున, సరియైన ధర్మమును పాటించినచో వారి ప్రవర్తనలు చక్కబడును. ముందే మంచి ప్రవర్తనలు కలిగియున్నవారు మాకు ధర్మము అవసరమేమిటని అందురు. ప్రాపంచిక విషయములు, ప్రవర్తనలు, ధర్మము ఎంత సమీపముగా యున్నవనగా ఒక సాధారణ వ్యక్తి వీటి సరిహద్దు ఎక్కడ మొదలగును, ఎక్కడ అంతమగునో తెలుసుకోలేడు.

దీనిని అర్థము చేసుకొనుటకు మనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును గమనించవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక సంస్కర్త, ప్రవర్తనల సంస్కర్త, ఆధ్యాత్మిక సంస్కర్తగా కూడ యుండిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితము వీటన్నిటిని కలిగియుండెను. ఒక వైపు

الدعاء مخ العبادة (దుఆ ప్రార్థనకు మూలము) అన్నచో మరో వైపు ఆధ్యాత్మిక పరిపూర్ణతకు కూడ ప్రాధాన్యతనిచ్చేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు దృష్టిలో దుఆలో మూడు విషయములు తప్పక యుండవలెను. ఒకటి: నా విషయము ఆమోదించబడునని హృదయములో నమ్మకముండవలెను. రెంవడవది: నేను యాచించుచున్న ఉనికిలో సహాయము చేయు శక్తి గలదని నమ్మకముండవలెను. మూడవది: సహజ అకర్షణ, అనురాగము యుండవలెను. తద్వారా ఇతర విషయముల నుండి కన్ను మూసుకొని ప్రియుని వైపు తీసుకెళ్లును. ఇంతకు ముందు చెప్పినట్లు దీనికి తల్లి, బిడ్డల ఉదాహరణ ఇవ్వబడినది. బిడ్డకు తల్లితో సహజ సంబంధముండును, ఆమె సహాయము శక్తి కలిగియున్నను లేకున్నను సహాయమునకు తల్లినే పిలుచును. మునిగిపోయే బిడ్డ తల్లికి ఈత రాదలని తెలిసినను తల్లి దగ్గరున్నచో తల్లినే పిలుచును. మరొకరిని పిలువదు. ఇదొక సహజ బంధము. దీని గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం الدعاء مخ العبادة అనిరి. అనగా దుఆ లేనిచో మానవ విశ్వాసము పూర్తి కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడు, మానవుని మధ్య బంధమును తల్లి బిడ్డల బంధమని చెప్పిరి. అనగా కనులు మూసుకొని అతని వైపు పరుగెత్తుము. రెండవ విషయము ప్రవర్తనలు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో అతి సూక్ష్మమైన ప్రవర్తనల విషయములు గలవు. వాటిని అర్థము చేసుకొనుటకు వారి మార్గదర్శనము తప్పనిసరి.

వారి సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమును చదివినచో ప్రవర్తనల పెద్ద పెద్ద సమస్యలలో కూడ వారు ఎటువంటి బోధన, ఎటువంటి ఉదాహరణ చూపిరనగా వారు జీవితాంతం ప్రవర్తనలనే చదివి, ప్రవర్తనలనే బోధించిరని అనిపించును. మానవజాతి మధ్య సంబంధములు, బంధువుల మధ్య సంబంధములు, వ్యక్తిగత ప్రవర్తనల వివరములు, అసత్యము, అనుమానము, మోసము నుండి దూరముండు విషయములలో వారి ఆదర్శము, సంపూర్ణ బోధన గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపించిన ఆదర్శమును ఒకడు పాతిక జీవితములు పొంది కూడ చూపించలేడు. మూడవ విషయము ప్రాపంచికము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయములో కూడ మనకు మార్గదర్శనము చేసినారు. సామాజిక జీవితము కొరకు రహదారుల విశాలము, స్వచ్ఛమైన నీరు ఏర్పాటు, నగరములు, నూతన జనావాసములు ఏర్పాటు చేయబడును పెద్ద పెద్ద ఇంజనీర్లు ఆలోచించుదురు, కాని వారు ఇటు వైపు కూడ మనకు మార్గదర్శనము చేసిరి. రహదారుల పరిశుభ్రత వైపు మన దృష్టి కలిగించిరి. గృహములను విశాలముగా, గాలి వచ్చే విధముగా మనకు దృష్టి కలిగించిరి. సర్వ ప్రాపంచిక విషయముల వైపు వారు మన దృష్టి కలిగించిరి. ప్రభుత్వ, నాగరిక, సామాజిక, వ్యాపార, కర్మాగార విషయములలో అన్ని సందర్భములలో మనకు మార్గదర్శనము చేసినారు. వీటి గురించి చాలా వివరములు వారి జీవితములో మనకు కనిపించును.

రెండవ వైపు ఈ పాశ్చాత్య లేదా ప్రగతి సాధించిన వర్గము గలదు. వారి దృష్టిలో ధర్మమును నమ్మవలసిన అవసరము లేదు, ధర్మ బోధనల గౌరవము లేదు, ప్రవర్తనల గౌరవము లేదు. వారు ప్రతి విషయమును ప్రాపంచికమందురు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ అనుసారము వారి విజ్ఞానులు ఇట్లందురు. దేవుడు మానవున్ని ఎట్లు పుట్టించెనను ప్రశ్న కాదు, మానవుడు దేవున్ని ఎట్లు పుట్టించెనను ప్రశ్న నేటి కాలములో ఉత్పన్నమగును. అల్లాహ్ క్షమించుగాక! వారి దృష్టిలో దైవము గూర్చి ప్రశ్న మానవ ప్రగతికి చెందినది. నేడు ఇదే ఆలోచన వలన దేవుడు ఒక స్వంత నిర్మిత వస్తువైనాడు. వర్తమాన విజ్ఞానులు నాస్తికము వైపు పోయినారు. విద్యా, ముందు చూపు పేరిట పాశ్చాత్య దేశముల అధిక ప్రజలు దైవ ఉనికినే నిరాకరించుచున్నారు. ప్రవర్తనల, ప్రాపపంచిక ప్రగతినే సర్వముగా భావించుచున్నారు. ఈ నాస్తికుల ఆలోచనలను నేడు మౌల్వీలు మరింత పెంచుచున్నారు. ప్రతి దానిని ధర్మ భాగము చేసి విచిత్ర మూర్ఖత్వమును వ్యాపించుచున్నారు. ఈ విధముగా మనము చూచినచో

నేటి మౌల్వీలు కూడ తప్పిదములో యున్నారు. ధర్మమును ప్రాపంచికముగా భావించేవారు కూడ తప్పిదములో యున్నారు. అహ్మదీయులైన మనము అదృష్టవంతులము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయముల నుండి మనందరిని రక్షించి వాస్తవమును అర్థము చేసుకొనుటకు మనకు మార్గదర్శము అందించినారు. వారిట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి విషయ వాస్తవమును తెలిపిరి. ప్రతి విషయములో మధ్యేమార్గమును అవలంభించి దాని హక్కులను చెల్లించుట ధర్మము. ప్రార్థన చాలా అవసరమే. మానవ జన్మ ఉద్దేశము. ولنفسك عليك حق ولزوجك عليك حق ولجارك عليك حق నీ మనసుకు నీపై హక్కు గలదు, నీ భార్యకు నీపై హక్కు గలదు, నీ పొరుగు వానికి నీ పై హక్కు గలదు. వీటిని పొందుటకు మనము మూడు రకాల మార్గములను అవలంభించవలసి యుండును. మొదటి విషయము దుఆ, అల్లాహ్ వైపు మొకరిల్లుట. రెండవ విషయము మానసిక కోరికలను, భావాలను అదుపు చేసుకొనుట, మానవ మనస్సును గమనించుట. మూడవ విషయము తన కార్యము, వృత్తిలో నిజాయితితో వ్యవహరించుట. ప్రాపంచిక, విజ్ఞాన విద్యను పొందుట కూడ అనివార్యము. దేవున్ని, ధర్మమును పట్టుకొని నేనిప్పుడు చెప్పిన విషయములను ముస్లిములు గుర్తించకపోవడమే ముస్లిముల దురదృష్టము. తమ మానసిక భావాలను ధర్మమని భావించిరి. అల్లాహ్ పంపిన ధర్మమునకు ప్రాధాన్యత ఇవ్వలేదు. దానికి ప్రాధాన్యత ఇచ్చినచో ఇతర విషయములను గుర్తుంచుకొందురు. తమ మానసిక కోరికలను ధర్మముగా భావించి వాటినే ఆచరించుచున్నారు. ఫలితముగా ఇతరులకు ఇస్లాం ప్రత్యేకతలను తెలుపే బదులు తమ స్వంత మానసిక ధర్మమును ఆచరించుచు ముస్లిములు ఇతర ముస్లిముల తలలు నరుకుచున్నారు. వారికి ధర్మము లభించ లేదు, ప్రపంచము కూడ లభించలేదు. ఇతర ధనికుల ముందు చేతులు చాపుచున్నారు. మనకు ఇదే నేటి ముస్లిం ప్రపంచములో కనిపించుచున్నది. పాశాత్య దేశములు ధర్మమును ప్రాపంచికము క్రిందకు తెచ్చినను వారు ప్రపంచమును మాత్రము పొందినారు. నిస్సందేహముగా వీరు కూడ మార్గభ్రష్టులైనారు. కాని వారు కొరుకున్న ఉద్దేశమును మాత్రం పొందినారు. ముస్లిములకు అటు ధర్మము లభించలేదు, ఇటు ప్రపంచము లభించలేదు.

ఈ రెండు రకాల ప్రజల కొరకు ఈ కాలములో అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపినాడు. అల్లాహ్ ఇటువంటి స్థితులలోనే తమ ప్రవక్తలను పంపును. వారు సరియైన రీతిలో మార్గదర్శనము చేసి ధర్మమును ధర్మముగా, ప్రవర్తనలను ప్రవర్తనలుగా, ప్రపంచమును ప్రపంచముగా సూచింతురు. బాహ్య రూపంలో వారు ఆధ్మాత్మిక సందేశమును తీసుకొని వత్తురు. కాని ఈ మూడు విషయముల మధ్య ప్రగాఢ సంబంధము గలదు. ఆధ్యాత్మికములో ఉన్నతి వలన ప్రవర్తనలు మంచిగగును. ప్రవర్తనలు మంచిగైనప్పుడు ప్రపంచ వ్యవహారాలు కూడ మంచిగగును. కాని ప్రపంచము మంచిగున్న వారికి ప్రపంచములోని ప్రతిది లభించుట అనివార్యము కాదు. అభివృద్ధి చెందుచున్నారు. ప్రవర్తనలు, ధర్మము రెండు మంచిగుండుట తప్పనిసరి కాదు. ప్రపంచములో ఈ మూడు విషయములను పొందుటకు విభిన్న మార్గములున్నవని తెలియుచున్నది. కాని మూడింటిని పొందుటకు ఒక సంయుక్త మార్గము కూడ గలదు. అది అల్లాహ్‌తో సంపూర్ణ సంబంధము కలిగి యుండుట. ఆధ్యాత్మికతతో అభివృద్ధి చెందినప్పుడు అన్ని విషయములు లభించును. అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాక! *(ఆమీన్)* ✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యిద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**